www.eenadupratibha.net

# బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (తెలంగాణ)

## సంగ్రహణాత్మక మూల్యాంకనం – II

## పదోతరగతి తెలుగు నమూనా ప్రశ్నపత్రం

## పేపర్ – I

సమయం: 2 గం.45 ని. | పార్టు – A & B | గరిష్ఠ మార్కులు: 40

సూచనలు: **i)** మొదటి 15 నిమిషాలు ప్రశ్నపత్రం చదువుకోవడానికి, మిగతా 2.30 గంటల సమయం జవాబులు రాయడానికి కేటాయించారు.

**ii)** పార్టు - A ప్రశ్నలకు జవాబుపత్రంలో సమాధానాలు రాయాలి.

**iii)** పార్టు - B ప్రశ్నలకు అదే జవాబుపత్రంలో రాసి, జవాబు పత్రానికి జతచేసి ఇన్విజిలేటర్‌కు ఇవ్వాలి.

సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 30

**I.** వ్యక్తీకరణ – సృజనాత్మకత (స్వీయరచన) — 30 మార్కులు

అ) కింది ప్రశ్నలకు 5 – 6 వాక్యాల్లో జవాబులు రాయండి. $4 \times 3 = 12$

1. దానం ఇవ్వడంలో తృప్తి ఉంటుంది. సమర్థిస్తూ రాయండి.
2. అజ్ఞానం వల్ల ఎలాంటి నష్టాలు సంభవిస్తాయో తెలపండి.
3. సామల సదాశివ రచనా శైలి ఎలాంటిదో రాయండి.
4. నరరూప రాక్షసుల గుణాలు ఎలా ఉంటాయి? వివరించండి.

ఆ) కిందివాటిలో ప్రతిభాగం నుంచి తప్పనిసరిగా ఒక ప్రశ్నకు పది వాక్యాల్లో జవాబు రాయండి. $3 \times 6 = 18$

5. నగరాన్ని రసాయనశాల పద్మవ్యూహం అని కవి చెప్పినదాన్ని బట్టి నగరంపై మీ అభిప్రాయాలను సొంత మాటల్లో రాయండి.

(లేదా)

కోపం వల్ల కలిగే నష్టాలను తెలపండి.

6. గోలకొండ పాదుషాల సాహిత్య సేవను వివరించండి.

(లేదా)

'కొత్తబాట' పాఠం ఆధారంగా మీరు గ్రహించిన విషయాలను సొంత మాటల్లో రాయండి.

7. సీత అన్వేషణలో హనుమంతుడి అంతరంగాన్ని ఆవిష్కరించండి.

(లేదా)

రామ రావణ యుద్ధం జరిగిన తీరు తెలియజేయండి.

www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు | పార్టు – B | గరిష్ఠ మార్కులు: 10

**II.** పదజాలం

**అ)** కింది బహుళైచ్ఛిక ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించండి. $16 \times \frac{1}{2} = 8$

**8.** 'మరాళము' అంటే అర్థం ఏమిటి? ( )

ఎ) కాకి బి) హంస సి) కొంగ డి) కోయిల

**9.** ప్రతి ఊరికి మోతుబరి ఉంటాడు. మోతుబరి అంటే అర్థం? ( )

ఎ) మంగలి బి) చాకలి సి) ఊరి పెద్ద డి) పాడేవాడు

**10.** ఏరుతార్లు పదానికి అర్థం? ( )

ఎ) ప్రగతి బి) కాలువలు సి) భేదాలు డి) యజ్ఞం

**11.** మచ్చెకంటి అంటే? ( )

ఎ) పువ్వుల లాంటి కన్నులు ఉన్న స్త్రీ

బి) చంద్ర బింబం లాంటి కన్నులు ఉన్న స్త్రీ

సి) చేపల లాంటి కన్నులు ఉన్న స్త్రీ

డి) తేజస్సు లాంటి కన్నులు ఉన్న స్త్రీ

**12.** సరిహద్దు, ఎల్ల – అనే పదాలకు సరిపోయే పర్యాయ పదం ఏది? ( )

ఎ) పొంకంగ బి) సరస్సు సి) పొలిమేర డి) సమానం

**13.** మంజీర సొంపు చూడముచ్చటగా ఉంది. గీత గీసిన పదానికి పర్యాయపదాలు గుర్తించండి. ( )

ఎ) సంతోషం, ఆనందం బి) నీరు, జలం

సి) వంపులు, మార్గం డి) సోయగం, అందం

**14.** ఏడు పాయల్లో సంచరిస్తుంటే సంబురం అనిపిస్తుంది. గీత గీసిన పదానికి పర్యాయ పదాలు గుర్తించండి. ( )

ఎ) సంస్కరణ, అందం బి) బాధ, దుఃఖం

సి) సంతోషం, ఆనందం డి) ఏదీకాదు

**15.** మేఘం, తెప్ప – పదాలకు సరిపోయే సమానార్థక పదం గుర్తించండి. ( )

ఎ) తారలు బి) మబ్బు సి) వెన్నెల డి) నీరు

**16.** భారతీయ కులం గొప్పది. కులం పదానికి నానార్థాలు గుర్తించండి. ( )

ఎ) కులం, మేఘం, శరీరం బి) జాతి, గొప్ప, ఇల్లు

సి) వంశం, జాతి, శరీరం డి) పేరు, ఇల్లు, మేఘం

**17.** పందెం, కూలి, వెల – అనే నానార్థాలను ఇచ్చే పదాన్ని గుర్తించండి. ( )

ఎ) స్కందం బి) కులం సి) అంబరం డి) పణం

**18.** అన్నింటికి విద్య ఆధారం. 'ఆధారం' పదానికి వికృతిని గుర్తించండి. ( )

ఎ) ఆదరణ బి) అదెరువు సి) ఆదరన డి) అదరువు

**19.** బిచ్చము వేయడము తృప్తిని ఇస్తుంది. 'బిచ్చము'నకు ప్రకృతి పదాన్ని గుర్తించండి. ( )

ఎ) భిక్షము బి) బిచ్చెము సి) భిక్షె డి) బిచ్చం

**20.** పోచారం అభయారణ్యంలో ప్రయాణం బాగుంటుంది. 'ప్రయాణం' పదానికి వికృతిని గుర్తించండి. ( )

ఎ) ప్రయనం బి) పైనం సి) ప్రానం డి) పమానం

**21.** రాజు ఆజ్ఞ పాటించాలి. 'ఆజ్ఞ'కు వికృతి రూపం గుర్తించండి. ( )

ఎ) ఆజ బి) ఆన సి) అన డి) ఆనె

**22.** వేదములను విభజించినవాడు – వ్యుత్పత్త్యర్థాన్ని గుర్తించండి. ( )

ఎ) పారాశర్యుడు బి) వేదవ్యాసుడు సి) విష్ణువు డి) గురువు

**23.** 'విశ్వంభరుడు' పదానికి వ్యుత్పత్తిని గుర్తించండి. ( )

ఎ) విశ్వాన్ని భరించలేనివాడు బి) విశ్వాన్ని భరించేవాడు

సి) విశ్వాన్ని జయించినవాడు డి) ఏదీ సరికాదు

**ఆ) కింది పదాలకు సొంత వాక్యాలు రాయండి.** **2 × 1 = 2**

**24.** భాసిల్లు

**25.** కల్లోలం

## పార్టు – B

### సమాధానాలు

8–బి; 9–సి; 10–సి; 11–సి; 12–సి; 13–డి; 14–సి; 15–బి; 16–సి; 17–డి; 18–బి; 19–ఎ; 20–బి; 21–బి; 22–బి; 23–బి.

**24.** పర్యాటకులతో మెదక్ జిల్లా భాసిల్లుతుంది.

**25.** జయలలిత మరణం తమిళనాడు రాజకీయాల్లో కల్లోలం రేపింది.